నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com
1

కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు

జడ్చర్ల : మున్సిపల్ కమిషనర్ రాజయ్య పై విచారణ చేపట్టిన జడ్పీ సీఈవో వెంకటరెడ్డి మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజయ్య పై వచ్చిన అక్రమాలు వేధింపులపై కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జడ్పీ సీఈవో వెంకటరెడ్డి విచారణ చేపట్టారు. విచారంలో భాగంగా సీఈఓ వెంకట్ రెడ్డి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ వేధింపులు ,కమిషనర్ వేధింపులు గురించి వారు సీఇఓ కు వివరించారు. 2012 నుంచి 2014 వరకు 22 మంది కార్మికులు చనిపోగా వారికి ఈపీఎఫ్ డబ్బులు అందక వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారు కమిషనర్ వేదింపులు, నిర్లక్ష్యానికి కార్మికులు బలి అవుతున్నారు. ప్రత్యక్ష పద్ధతిలో హాజరును నమోదు చేయాలన్నారు రోజుకు నాలుగుసార్లు ఫోటో దిగె పద్ధతిని రద్దు చేయాలని కోరారు. మహిళా కార్మికులను మాటలతో దురుసుగా ప్రవర్తించారని వారు సీఈఓకి చెప్పారు.అక్రమాలకు పాల్పడు తున్న కమిషనరును సస్పెండ్ చేయాలని కూడా కోరారు.

ట్రాఫిక్ సీఐగా భగవంతు రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సీఐ గా పదవీ బాధ్యతలను భగవంతు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల రక్షణ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆకతాయిలు కావాలని మహిళలను వేదింపులకు గురిచేస్తే అట్టి వారిపైన కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అలాగే ట్రాఫిక్ సిఐ తో మాట్లాడుతూ నిబంధనలు ఎవరూ ఉల్లంఘన చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ పైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం అమలయ్యేనా..!

- ఆకలితో తరగతి గదికి ఇంటర్మీడియట్ విద్యార్థులు
- లెక్చరర్లు చెప్పే పాఠాలు ఒంటికి పట్టవు



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఆకలితో తరగతి గదులకు హాజరు అవుతున్నారని బీఆర్ఎస్ గత ప్రభుత్వ గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. కానీ అమలకు నోచుకోలేదు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆకలితో మధ్యాహ్నం అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తారని విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మండల, తాలూకా కేంద్రాల్లో ఉన్న జూనియర్ కళాశాలలకు వస్తుంటారు. ఉదయం ఇంటి నుంచి కాలేజీకి వస్తారు. మధ్యాహ్నం భోజనం హోటల్లో తినే ఆర్థిక స్తోమత ఉండదు. దీంతో గ్రామాల ఇంటర్మీడియట్ విద్యార్థులు తప్పని పరిస్థితుల్లో ఆకలిని భరిస్తున్నారు. ఆకలితో తరగతి గదులకు వెళ్తే లెక్చరర్లు చెప్పే పాఠాలు ఒంటికి పట్టవు. దీంతో పరీక్షల్లో ఫలితాలు కూడా ఆశించిన స్థాయిలో రావడం లేదు. అచ్చంపేట పరిధిలోని గ్రామాలు 65 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నాయి. ఉదయం ఇంటి నుంచి కళాశాలకు వస్తే సాయంత్రం 6, 7గంటలకు మళ్ళీ ఇంటికి వెళ్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాలు 461 గ్రామ పంచాయతీలకు కేవలం 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలు ఉన్నాయి. మొదటి సంవత్సరం 2200, రెండవ సంవత్సరం 1900 అందు విద్యార్థులు కళాశాలలో చదువు కుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కళాశాలలో చదువు కొనేందుకు తాలూకా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుందని కళాశాల విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు..



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజ నం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ప్రతిపాద నలు అడుగుతే ఫైల్ చేసి పంపిస్తాం. కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. 15 జూనియర్ కళాశాలలో 4వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.

– వెంకటరమణ, ఇంటర్మీడియట్ల నోడల్ అధికారి.

2025 ఆధారంగా ఓటర్ జాబితా సవరణ

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

జనవరి ఒకటి,2025 ఆధారంగా చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2025పై మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారని 18 సంవత్సరాలు పైబడిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేశారు. ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సైతం రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు.కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు,చిరునామా మార్పు,తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి ఎం.డి ఇద్రిస్, బీజేపీ నుంచి రాజేందర్‌రెడ్డి,సీపీఐ నుంచి బాలకిషన్, సీపీఐ(ఎం) నుంచి కురుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

ల్ఆర్ఎస్ దరఖాస్తులు రెగ్యులరైజెస్ చేసుకోండి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

2020 వరకు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకొని,పెండింగ్ లో ఉన్నవారు ఇప్పుడు రెగ్యులరైజ్ చేసుకో వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎల్ఆర్ఎస్ లేని ప్లాట్లను ఆయన ప్రత్యక్షంగా సందర్శించారు. లే అవుట్ల రెగ్యులరైజేషన్ పథకం కింద లే అవుట్ ల రెగ్యులరైజేషన్ కై 2020 వరకు దరఖాస్తులు సమర్పించి పెండింగ్‌లో ఉన్నవారు ప్రస్తుతం వాటిని రెగ్యులరైజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను ఇరిగేషన్, రెవెన్యూ, స్థానిక సంస్థల సంయుక్త బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయని తెలిపారు. పెండింగ్ లేఅవుట్ల రెగ్యులరైజేషన్ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ /పంచాయతీ బృందాలు మున్సిపాలిటీ లేదా గ్రామాలలో సందర్శనకు వచ్చిన సమయంలో గతంలో దరఖాస్తు దారులు ఇచ్చిన ఫోన్ నంబర్‌కు ఫోన్ చేస్తారని తెలిపారు. దరఖాస్తుతో పాటు అప్‌లోడ్ చేసిన ,అన్ని ధ్రువపత్రాలు సరైనవిగా ఉన్నట్లయితే లేఅవుట్లు రెగ్యులరైజేషన్ చేస్తారని తెలిపారు. ఒకవేళ ఏవైనా ధ్రువపత్రాలు లేనట్లయితే సంబంధిత దరఖాస్తుదారులు వారు అడిగిన ధ్రువపత్రాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లయితే రెగ్యులేషన్ చేస్తారని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించి వారి వారి లేఔట్లను రెగ్యులర్ చేసుకోవా ల్సిందిగా ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కు సంబంధించి సందేహాలకై హెల్ప్ లైన్ నెంబర్ - 08542-241165కు ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.

జీపీ కార్మికుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి : సీఐటీయూ



నవ తెలంగాణ-మహమ్మదాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేష్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులకు సంవత్సరం పాటు పెండింగ్ ఉన్న జీతాలను ఈనెల 26 తారీకు లోపువిడుదల చేయాలన్నారు. లేకుంటే నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు.అనంతరం డీపీఓ పార్థసారథి,డిఎల్ పిఓ పండరీనాథ్ లను పెండింగ్ జీతాల గురించి అడగగా ప్రభుత్వ పరిధిలో చెక్కులు వేసిన పెండింగ్ లో ఉన్నాయని పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

వ్యవసాయ పనులకు రోజు కూలి 800 ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ జిల్లా అధ్యక్షులు పోలె జగన్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసయ పనులకు రోజు కూలి 800ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ జిల్లా అధ్యక్షులు పోలె జగన్ లు డిమాండ్ చేశారు. మంగళ వారం అసంఘం జిల్లా కమిటీ సమావేశం సీఐటీయు జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు రోజు కూలి 800 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కూలీలకు పనులు దొరకడం లేదన్నారు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కూలీలు తక్కువ రేటుకే పనులు చేయడం వలన స్థానికంగా ఉన్న పేద ప్రజలకు పనులు దొరకడం లేదని అన్నారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారము ప్రతి రెండు సంవత్సరాలకోసారి పెరిగిన ధరలు. సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించి కార్మికులకు ఎనిమిది వందలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికరణకు వచ్చిన తర్వాత పెట్రోల్ డీజీలు వంట గ్యాస్ నిత్యవసర సరుకులు విపరీతంగా పెంచిందని అన్నారు. వీటిని కొన్ని తినలేని పరిస్థితుల్లో పేదలు జీవిస్తున్నారని తక్షణమే కూలీలకు చట్టా సవరణ చేసి ఎనిమిది వందల రూపాయలు పడేవిధంగా కూలి పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలిపోరాటాలు విస్తృతంగా నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు, ఎం రాములు, సహాయ కార్యదర్శిలు భగవంతు, బి పాండు ,జిల్లా కమిటీ సభ్యులు డి కురుమూర్తి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీపై విమర్శలు చేయడం తగదు

- జిఎంఆర్, యెన్నం





నవతెలంగాణ-మహబూబ్ నగర్

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాజీవ్ గాంధీ పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆన స్థాయికి తగదని దేవరకద్ర శాసనసభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారంరాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జల సౌధ (అశోక్ టాకీస్ చౌరస్తా) దగ్గర విగ్రహావిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సాధించడంలో ప్రాణాలర్పించిన కుటుంబంలో పుట్టి, ఈ దేశానికి అతి తక్కువ సమయంలో ప్రధానమంత్రిగా పనిచేసే, దేశాన్ని ఐటి రంగంలో ప్రపంచానికే పరిచయం చేసిన గొప్ప రాజకీయవేత రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.బయటి దేశాలతో సత్సంబంధాలు కలిగిన నేతగా, ఆ దేశంలో జరుగుతున్న అంతర్గత పోరాటాలను మన్నించిన నేతగా ఆయనకు పేరు ఉందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పప్పం గడుపుతున్న టిఆర్ఎస్ నాయకులు ఒక జాతీయ నేత దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ పై కేటీఆర్ తన స్థాయిని మరిచి విమర్శలు చేయడం తగదని వారు ఇతరు పలికారు.ఇప్పటికైనా ఆ నాయకులు తమ వైఖరి మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం పార్టీ కార్యాలయం దగ్గర కూడా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, పార్టీ అధికార ప్రతినిధి జైహింద్ అక్బర్, హర్షవర్ధన్ రెడ్డి , రాజేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు సత్తార్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, బెక్కెరి అనిత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు కార్యక్ర మంలో బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు వెంకటేశ్వర రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి, దత్తాత్రేయ, హరిసింగ్‌నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . మంగళవారం క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన 60 మంది షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటివరకు ఏ ఒక్క పథకం కూడా ఆగిపోకుండా అన్ని పథకాలను అమలు చేస్తున్నామని కానీ ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన మండి పడ్డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద 200 యూ నిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ లాంటి ఎన్నో పథకాలను ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బం దులు ఉన్నప్పటికీ ఈ మధ్యనే రైతులను ఆదు కొవాలని ఉద్దేశంతో రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేసి 23 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసామన్నారు. కానీ కేటిఆర్, హరీష్ రావు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని రైతులను ఆందోళనకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వర్గం కూడా సంతోషంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ సుందర్ రాజ్, నయాబ్ తహసీల్దార్ సువర్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో ఎక్కడ తగ్గేదేలేదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలోని కొడ్గల్ ,మాచారం ప్రాథమిక పాఠశాల, గంగాపూర్ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ...పాఠశాలలోని అధ్యాపకులు బోధించిన బోధనను సక్రమంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.అలాగే మనకు విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులను మనల్ని పెంచి పోషించిన తల్లిదండ్రులను ఎప్పటికీ మర్చిపోవద్దని అన్నారు. ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అలాగే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గత ప్రభుత్వం లాగ అన్యాయంగా భూకబ్జాలు ,ఫ్యాక్టరీలలో వసూళ్లు తాను చేయడం లేదన్నారు. నీతి నిజా యితీగా తన సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పిల్లలకు బూట్ల ఇచ్చే విషయంలో తనపై చేసే ఆరోపణలను ఖండించారు. జడ్చర్ల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తాన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాల లో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత బూట్లు బ్యాగు ,వాటర్ బాటిల్ ,జత బట్టలు ఇస్తానని అన్నారు. తర్వాత గంగాపూర్ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి, పాఠశాల అధ్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనారాయణ గురు జయంతి



నవతెలంగాణ- జడ్చర్ల

కులతత్వానికి,అంటరానితనానికి బలి అవుతున్న అణగారిన ప్రజల జీవితాల్లో మార్పునకు నాంది పలికిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ నారాయణ గురు గారని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆయన సేవలను కొనియాడారు.శ్రీ నారాయణ గురు 168వ జయంతి ని పురస్కరించుకొని బాదేపల్లి పట్టణం లోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో పూలే, అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ నారాయణ గురు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులాలకు అతీతంగా,స్వేచ్ఛ సామాజిక స్వసంత్రం ఉండాలని నిర్ణయించుకొని దీన జన ఉద్ధరణకై, ఆలయాలు పాఠశాలలు నిర్మించారన్నారు. హరిజనులను, గిరిజనులను దేవాలయ ప్రవేశం చేయించి ప్రజలలో చైతన్యం నింపిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. సమ సమాజ స్థాపనకు కేంద్ర బిందువు పాఠశాలలులేనని, విద్య ద్వారానే మార్పు సాధ్యమవుతుందన్నారు.కుల వివక్షను ఎదుర్కొంటున్న ప్రజలందరూ నారాయణ గురు ని ఆదర్శంగా తీసుకుని కుల నిర్మూలన కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి లింగం పేట్ శేఖర్,కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్,జిల్లా నాయకులు గోపాల్, ఎంఆర్ పిఎస్ నాయకులు బీమ్ రాజ్,ప్రతాప్ రెడ్డి వెంకటేష్, చాపల శ్రీనివాస్, రాములు గోనెల రాధాకృష్ణ, జానీ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ- జడ్చర్ల

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి మున్సిపల్ కార్మికులు సీఐటీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 5 నుండి మున్సిపల్ కార్మికులు స్థానిక సమస్యలపై దశల వారి పోరాటాలు, నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి కార్మికుల గొంతెమ్మ కోరికలు ఉన్నాయని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లకు విన్నవించారు.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి తప్పుడు సమాచారం కార్మికుల పైన ఇచ్చి ఒకపూట పని చేస్తున్నామని చెప్తున్నారు తప్ప, ఉద యం 5 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు 8 గంటల పని చేస్తామని , మాటకు,మాటను ఏ మార్చి చెప్పారని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి ఎమ్మెల్యేకు నాయకులు తెలిపారు. కమిషనర్ తప్పుడు సమాచారం నాకు ఇచ్చాడని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కి కార్మికులు ఇచ్చినటు వంటి వినతి పత్రం ఫార్వర్డ్ చేశారని ,విషయాన్ని నాయ కులు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు కిల్లెగోపాల్,జిల్లా సహాయ కార్యదర్శి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు, మహేష్, కృష్ణ, విజయ్ ,సాగర్ , మున్సిపల్ స్థానిక కార్మికుల సమస్యలు ఎమ్మెల్యేకి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం, జిల్లా, మండల కమిటీ,మున్సిపల్ కార్మికులు, కృతజ్ఞతలు చెప్పారు.

పెబ్బేరు సొంత స్థలం ప్రజలకే దక్కాలి

అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి : పెబ్బేరు పట్టణంలోని సంత స్థలం ప్రజలకు దక్కాల్సిందేనని, బీరాలకు పోయి చేజేతులా సంతను దూరం చేసిన రాజకీయ నాయకులంతా బాధ్యత తీసుకొని ఆ స్థలాన్ని ప్రజలకే దక్కేలా బాధ్యత తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. స్వార్ధ రాజకీయంతో, ఓట్ల రాజకీయంలో సంతస్థలం ప్రజలకు దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి వరకు నేను తెస్తాను, నేనే తెస్తా అంటూ బీరాలు పోయిన నాయకులు హైకోర్టు తీర్పు తర్వాత మౌనంగా ఉండి పోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించిన నాయకులను ప్రజలు ప్రజా కోర్టులో నిలదీస్తారని గుర్తు చేశారు. అఖిలపక్ష ఐక్యవేదిక సమాచార హక్కు చట్టంతో తీసుకున్న సాక్షా దారాలతో ప్రజలకు మేలు చేకూరాలని ఈ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేస్తుం దన్నారు.కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్పాషా, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోళ్ల శంకర్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గౌనుగాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భారత్ బంద్

వనపర్తి రూరల్ : భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య ,మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు మొల కలపల్లి, మద్దిలేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాలల చైతన్య సమితి వ్యవ స్థాపక అధ్య క్షులు మూలే కేశవులు, కాటి కాపరుల బేకరీ సంఘం జాతీయ అధ్యక్షులు జాతీ య మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాటరీ వెంకట స్వామి, మాలమహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కానుగడ్డ యాదయ్య, జాతీ య మాలల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంచిమీ గోపాల్, మాల మహా నాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ కాడం బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి రఘు నాథ్, ఉమ్మడి జిల్లా నాయకులు ఉన్నారు.

వైద్య కళాశాల పరిశీలన

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలు, నూతన భవన నిర్మాణ పనులు, కళాశాలలో ఉన్న సదు పాయాలు ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసు కున్నారు. నూతన కళాశాల భవన నిర్మాణం పనులను ఎలా జరుగుతున్నాయా కాంట్రాక్టర్ ఎప్పటిలోగా పూర్తి చేసి ఇస్తారు అనే వివరాలు ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సునందిని,ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకుడు రంగారావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మ పేట పరిధిలోని పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల పట్టణ ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి ,కరాటే శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ప్రతిష్ఠించండి:సీఐ శివకుమార్



నవతెలంగాణ-ఆత్మకూరు

వినాయకచవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ సూచించారు. మంగళవారం ఆత్మకూరు సీఐ కార్యాలయంలో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ఆఫ్‌పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలవల్ల నీటి, పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుదని కావున మట్టితో చేసిన వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు మండపాల నిర్వాకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వినాయక మండపాల నిర్వాకులు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు గడ్డమీద శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, కర్రె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల నిరసన



నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు మంగళవారం భోజన విరామ సమయంలో సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయ అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ అధ్యక్షుడు ఎండీ.మస్తాన్, సర్కిల్ కార్యదర్శి వి.బాలరాజు, కోశాధికారి అనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై పోరాటం: డీవైఎఫ్ఐ



ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-అమరచింత

డ్రగ్స్, మాదకద్రవ్యాలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు డి.హరీష్, టి.రాఘవేందర్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా చంటి, ప్రత్యూష, మోహన్, ఉపాధ్యక్షులు గా మన్యం, మహేష్, ప్రవీణ్‌తో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకు న్నారు. అనంతరం అధ్యక్ష, కార్యాదర్శులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ మాదకద్రవ్యాలను నియంత్రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమ ర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, మాదకద్రవ్యాలపై పోరాటం చేయుటకు సన్నదం అయ్యామని తెలిపారు. అనంతరం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సమస్యలపై ఎంపీడీవో శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- మండల వైద్యాధికారి రాజశేఖర్



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజశేఖర్

నవతెలంగాణ-వీపనగండ్ల

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని దోమల వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణపై అవగాహన కల్పించడంతో పాటు, మలేరియా కారక క్రిమిని కనుగొన్న క్రిమినిసర్ రోనాల్డ్ రాస్ గురించి విద్యార్థులకు వివరించారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరి శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధు లను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కేశవులు, ఏఎన్ ఎం రామచంద్రమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణతల్లి విగ్రహమే ఉండాలి

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ సెక్రటేరియట్ వద్ద తెలంగాణతల్లి విగ్రహమే ఉండాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, అమరుల త్యాగాలకు, పోరాటాలకు గుర్తింపుగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండడమే సమంజ సమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో మరోచోట ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

'భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-వీపనగండ్ల

ఎస్సీఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం ఎస్సీ, ఎస్టీ సంఘాలు పిలుపునిచ్చిన భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలల చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు వేటూరి రవీందర్‌దాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఐక్యంగా చేపడ్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోన్ని మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ఎస్సీ, ఎస్టీలను విభజిస్తుందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారత్ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపచేయాలి

నవతెలంగాణ-అమరచింత

పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని కొత్తగా భూ పట్టా పాసు పుస్తకాలు తీసుకున్న రైతులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ మాట్లాడుతూ 2019లో కొత్తగా భూ పట్టా పాసు పుస్తకాలు తీసుకున్న రైతులకు ఇప్పటివరకు పిఎం కిసాన్ సమ్మాన్ యోజన స్కీం అమలు అవడంలేదన్నారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు స్పందించి అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ సమాన్ యోజన పథకాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, మల్లేష్, నిశాంత్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'విద్యాశాఖాధికారులపై చర్య తీసుకోవాలి'

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లాలో ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి, ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న విద్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు రోజుల్లో సైతం తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందిని మానసికంగా హింసిస్తున్నా జిల్లా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ- వనపర్తి

గాలీ వర్షానికి విద్యుత్తు వైర్లు తెగిపడి మూడు గొర్రెలు మృతి చెందిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలోని నాగవరంలో చోటుచేసుకుంది. స్థానిక కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి వివరాల మేరకు పట్టణంలోని నాగవరం గ్రామ శివారులో గొల్ల సాయిలు రాత్రి గొర్ల మందను పొలంలో ఆపారు. తెల్ల వారుజామున గాలివానకు ప్రమాద వశాత్తూ తీగలు తెగి గొర్ల మందపై పడ్డా యి. దీంతో గొర్రెలు అరవగా నిద్రలో ఉన్న సాయిలు లేచి వైరు తెగిన సంగతి గుర్తించి గొర్లమందను వైర్లకు దూరంగా తరమడంతో పెనుప్రమాదం తప్పిం దన్నారు. అప్పటికే మూడు గొర్రెలు మృత్యువాత పడ్డాయని తెలిపారు. ప్రభు త్వం, ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి బాధితుడిని ఆదుకోవాలని కోరారు.

భారీ వర్షం-పొంగిన వాగులు

- తెగిన తాత్కాలిక వంతెనలు
- పెబ్బేరు కొల్లాపూర్ మధ్య నిలిచిన రాకపోకలు
- గోవర్ధనగిరిలో నీట మునిగిన వరి పంట
- శ్రీరంగాపూర్‌లో 80.3, వీపనగండ్లలో31.3 మి.మీ వర్ష పాతం



శ్రీరంగాపూర్ మండలంలో తాత్కాలిక వంతెన తెగి రోడ్డుపై పారుతున్న వర్షం నీరు



వీపనగండ్ల మండలం గోవర్ధనగిరిలో పంట పొలాల మీదుగా పారుతున్న నీరు

నవతెలంగాణ-పెబ్బేరు

శ్రీరంగాపురం మండలంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి షేర్‌పల్లి, వెంకటాపూర్ గ్రామ వాగులు పొంగి పొర్లాయి. దీంతో శీరంగాపురం మండలంలోని షేర్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెనలు తెగిపోవడంతో పెబ్బేరు, కొల్లాపూర్ మధ్య రాక పోకలు నిలిచిపోయాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు భారీ వర్షం కురువడంతో ఎగువ ప్రాంతం నుంచి వర్షం నీటితో పాటు శ్రీరంగాపూర్ రిజర్వాయర్ ద్వారా పంటలకు వదిలిన నీరు తోడు కావడంతో వరద పంట పొలాల మీదుగా స్థానిక చెరువులు వాగుల ద్వారా పొంగి పొర్లడంతో షేర్‌పల్లి, వెంకటాపూర్ వద్ద నిర్మిస్తున్న వంతెనల వద్ద తాత్కాలికంగా వేసిన వంతెనలు కొట్టుకుపోయాయి. దీంతో పెబ్బేరు కొల్లాపూర్ రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రెవెన్యూ, పోలీసు అధికారులు వంతెనల వద్ద వరదను పరిశీలించి వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తరలించారు. కొల్లాపూర్ నుంచి పెబ్బేరుకు వచ్చే వాహనాలు వెంకటాపూర్ శ్రీరంగాపురం మీదుగా పెబ్బేరు చేరుకున్నాయి. కర్నూల్ వైపు వెళ్లే వాహనాలు అయ్యవారిపల్లె ఈర్లదిన్నె మీదుగా రంగాపూర్ జాతీయ రహదారి మీదుగా మళ్లించారు. శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో 80.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా వర్షం నీరు ఇటీవల వేసిన నారుమడుల్లో భారీగా చేరడంతో నాట్లు కొంత దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు.



వంతెనను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెగిన వంతెనెల పరిశీలన

పెబ్బేరు కొల్లాపూర్‌రహదారిలో శేరుపల్లి, వెంకటాపూర్ గ్రామాల మధ్య కొట్టుకు పోయిన తాత్కాలిక వంతె నలను మంగళవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు తాత్కాలిక వంతెనలు కొట్టుకు పోవడంతో పాటు రోడ్డు పక్షికంగా దెబ్బతినడంతో కొల్లాపూర్ పెబ్బేరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు వంతెనల నిర్మాణాల వద్ద తాత్కాలిక పనులు చేపట్టినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్, వెంకటేష్‌సాగర్, రవీందర్ నాయుడు, మండల నాయకులు దయాకర్ రెడ్డి, బురమోని రాములు యాదవ్, సత్యా నారాయణ రెడ్డి, రాములు, దాసరి రాములు, ఏ. రాములు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

వీపనగండ్ల: మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి పంట పొలాలు నీట మునిగాయి. గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి, పెద్ద షాలుమియా, రవి, శేఖర్, నరసింహ తదితరులకు చెందిన సుమారు 20 ఎకరాల వరి పంట పొలాలు నీట మునిగాయని రైతుల ఆందోళన చెందు తున్నారు. నాటిన రెండు మూడు రోజులకే భారీ వర్షం రావడంతో వరి నారు కొట్టుకు పోవడంతో నాటిన కూలి, వేసిన రసాయనిక ఎరువుల కోసం ఖర్చు చేసిన వేల రూపాయలు నీటి పాలయ్యాయని, పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల డిమాండ్ చేస్తు న్నారు. కాగా వీపనగండ్ల మండలంలో 31.3 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



గోవర్ధనగిరిలో పొలాల్లో చేరిన ఇసుక మేట

వర్షాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

రానున్న అయిదు రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ధరణి, ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్లతో మంగళవారంం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచారు. కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అయిదు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని, వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్‌కు చేసుకున్న దరఖాస్తులు, ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ సురభి జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖఅధికారులు సమన్వయంతో పని చేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని ఆదేశించారు. మురుగు కాలువలు శుభ్రం చేయడం, రోడ్లపై గుంతలు పూడ్చించడం, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉన్న వారికి నోటీసులిచ్చి సు రక్షిత ప్రాంతానికి తరలించాలని సూచిం చారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ఉన్న సెల్లా ర్లను వాహనాల పార్కింగ్‌కు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగిస్తుంటే యజమానులకు భారీగా జరిమానాలు విధించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్‌చేసే విధంగా యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డీపీఓలను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, జెడ్పీసీఈఓ యాదయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖరం, డీఈ శ్రీనివాస్, డీపీఓ రమణ మూర్తి, మున్సిపల్ కమిషనర్లు పూర్ణచందర్, సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులులేని జాబితా రూపొందించాలి

2007 జనవరి 1 కంటే ముందు జన్మించిన యువతీ యువకులు కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవచ్చని , అలాగే తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే లోకల్ బాడీస్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుకునేందుకు సహకరించాలని సూచించారు. అక్టోబర్ 18 వరకు బిఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా షిఫ్ట్ అయిన ఓటర్ల తొలగింపు, మార్పు చేర్పుల నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇదే సమయంలో ప్రతి పార్టీ నుండి ఒక బూత్ లెవల్ ఎజెంట్‌ను నియమించి బీఎల్ఓలు చేసే పనిని పర్యవేక్షిస్తే ఓటరుజాబితా తప్పులు లేకుండా రూ పొందించవచ్చున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏసమస్య ఉన్నా ప్రతిపాదనలు ఇవ్వాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుత జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను చూసి తగు సిఫారసు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఎలక్షన్ సెక్షన్ సుపరింటెండెంట్ కిషన్ నాయక్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి రాజేంద్రప్రసాద్ యాదవ్, వేణాచారి, సీపీఎం ఎండి జబ్బార్, బీఆర్ఎస్ సయ్యద్ జమీల్, బీజేపీ డి కుమారస్వామి, ఎంఐఎం రహీం, లోక్‌సత్తా గంధం నాగరాజు, టీడీపీ డి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌నాయకుల పైశాచికానందం

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి



విలేకరులతో మాట్లాడుతున్న మల్లురవి

నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణలో రాచరికపు పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస ప్రజాపాలన విజయ వంతంగా కొనసాగడాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు ప్రభుత్వంపై నిందలు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని నాగర్ కర్నూ ల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం పెబ్బేరులో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు మాఫీ చేశామని, ఇప్పటివరకు రూ.17 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగతా డబ్బులు కూడా రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాల్లోకొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమిస్తూ ఇచ్చిన హామీలన్నింటిని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ రాజరిక పాలనకు ప్రజలు అంతం పలికి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు ఆమోదం తెలిపారన్నారు. గత పార్ల మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీతో లాలూచీ పడడంతో గుండు సున్నా వచ్చిందన్నారు. దీంతో బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోయి కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ బీజెపితో విలీనం అవుతుందని జాతీయ పత్రికలే కథనాలు రాశాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ బీజేపీ కలిసిపోతుందని నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఇవి రైలు పట్టాల వంటివని అవి ఎప్పటికీ కలువవన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యా రెంటీలలో సాంకేతిక కారణాలు తప్ప అర్హులకు అన్యాయం జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని అర్హులకు అన్యాయం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటా మన్నారు. పెబ్బేరు వేణుగోపాలస్వామి ఆలయ పూజారులు భూభకాసుల మాయ మాటలు నమ్మవద్దన్నారు. గత 40 సంవత్సరాలుగా పెబ్బేరులో జరిగే సంత వల్ల వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. పెబ్బేరులో సంత యధావిధిగా జరిగేలా తనతోపాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపి పెబ్బేరు ప్రజలకు, పూజారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, అక్కమ్మ, సత్యం నాయుడు, షకీల్, యుగంధర్‌రెడ్డి, రాములు, శివ సాయి, వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



వనపర్తిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయన అశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బి.వెంకటేశ్వ ర్లు, చీర్ల సత్యంసాగర్, నక్కరాములు, సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవియాదవ్, భువనేశ్వరి శ్యామ్, జయసుధ, మధుగౌడ్, విభూతి నారాయణ, సత్యమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, జంపన్న, భాషనాయక్, వినోద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సుభాష్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో వర్కింగ్ ప్రెసి డెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచులు సురేందర్‌గౌడ్, రవీందర్ నాయు డు, కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ, రాములు యాదవ్, దయాకర్‌రెడ్డి, రజక నరసింహ, ఈశ్వరయ్య, రాములు, వెంకటేష్, సత్యా రెడ్డి, వెంకటయ్య, భగవంతు నాయుడు, రాము, బాలగౌడ్, వడ్డే అంజి, మాలిక్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు రహమతుల్లా , జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, గణేష్, వెంకట నరసింహారావు, అశోక్, ఎస్డీడీ శ్రీనివాసులు, షఫీర్, బుచ్చన్న, గద్వాల శీను, గాలి పంపు శ్రీనివాసులు, ఈర్లదిన్నె శ్రీనివాసులు, మనివర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు నాగన్న యాదవ్, సత్యశీలరెడ్డి, వడ్డే కృష్ణ, వాకిట సత్యం, గోపిస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి రాఖీ కట్టిన సోదరీమణులు



నవతెలంగాణ -వనపర్తి రూరల్

రాఖీ పూర్ణిమ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తన స్వగ్రామం పానగల్‌లో తన సోదరీమణులైన అనసూయమ్మ, సుదర్శనమ్మ, బాలకిష్టమ్మ, శశిరేఖమ్మలతో మంగళవారం రాఖీ కట్టించుకుని వారికి పాదాభి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ సోదరీ మణలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వివాహవేడుకల్లో..

పెబ్బేరు: పట్టణంలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన వైశాఖపూర్ డీలర్ సహదేవుడు కూతురు రిసెప్షన్ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పట్టణంలో బీఆర్ఎస్ నాయకుడు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు వనం రాములు, వైస్ చైర్మన్ కర్రిస్వామి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, నాయకులు మేకల ఎల్లయ్య, హరిశంకర్ నాయుడు, సంతోష్, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



వనపర్తిలో..

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి పట్టణలోని 1వ వార్డు రాయిగడ్డలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు అధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పు వాయిద్యాల మధ్య బోనం కుండలతో కాలనీలో ఊరేగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, శంకరమ్మపేట తదితర గ్రామాలలో మంగళవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లు చేసిన మాజీ సర్పంచ్ రామ్ నారాయణను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: మండలంలోని తోమాలపల్లి, చెలిమెల్ల తదితర గ్రామాలతో పాటు శ్రీరంగాపురం మండలంలో మంగళవారం పోచమ్మబోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం కుండలతో అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

రుణమాఫీకాని వారు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పంట రుణమాఫీ కాని రైతులు ప్రత్యేక దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధ్యతలు చేపట్టిన పీహెచ్‌సీ వైద్యుడు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీహరినాథ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీజనల్ వ్యాధుల గురించి, జ్వరం సర్వే గురించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

ఇండ్ల నుండి ఎవరు బయటికి రావద్దు : ఎస్సై

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధానంగా పాతబడ్డ ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్న తరుణంలో చెట్ల కింద ప్రజలు ఉండొద్దన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలన్నారు. రోడ్ల పై ఎక్కువ మొత్తంలో వర్షపు నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో వాహన చోదకులు జాగ్రత్తగా గమనించి ప్రయాణించాలని తెలిపారు. నిరంతరం కురుస్తున్న వర్షానికి ప్రమాదాలు జరిగితే పోలీసులకు సమాచారమివ్వాలని తెలిపారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ భవన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మలిశెట్టి వెంకట స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి బాటలు పరిచిన గొప్ప సుదూర బాటసారి అని కొనియాడారు. కార్యక్రమంలో కత్తే ఈశ్వర్, మాజీ ఉప సర్పంచ్ బాలపీరు, వాల్యా నాయక్, సూరంపల్లి చెన్నయ్య, భూపాల్, మేకల మాసయ్య, అజిత్ ముక్తార్ నసీర్ నారాయణ గౌడ్ వెంకట్ రెడ్డి ఉన్నారు.

మండల విద్యాధికారిగా కెభాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-కోడేరు



కోడేరు మండల విద్యాధికారిగా బిజినపల్లి మండల విద్యాధికారిగా ఉన్న కే.భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోడేర్ మండలానికి డీఈవో గోవిందరాజులు ఇంచార్జి ఎంఈఓగా ఉన్నారు. నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ సీఆర్‌పీలు, ఎంఆర్సీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, పాఠ్య పుస్తకాలు అందరికీ అందేవిధంగా, మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎఫ్ఏ-1 పరీక్ష ఫలితాలను ఉపాధ్యాయులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇతర ఆన్‌లైన్ సంబంధించిన వివరాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

నష్టపోయిన పంటల పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం రామాపురం శివారు, చెన్నంపల్లి శివారులో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షాలు వలన మొక్కజొన్న పంట 35 ఏకరాలు నేలకి వంగడం జరిగింది. అదేవిధంగా మునగ తోటలు కూడా దాదాపు 20 ఎకరాలకు పైగా వేళ్ళతో సహా బయటకొచ్చిన సందర్భం ఉంది. సుమారు 50మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన పంటలను కొల్లాపూర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్.రవి మంగళవారం పరిశాలించారు.

ఇద్దరు పిల్లలతో వెళ్లిపోయిన మహిళ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని జిల్లా గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తమ ఇద్దరి పిల్లలతో కుటుంబ కలహాల వల్ల ఇద్దరు పిల్లలైన భాను, కుమార్తె హేమలతతో కలిసి 18వ తేదీన ఊరు విడిచి తెల్లవారు జాము వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు నుంచి తమ కుటుంబ సభ్యులలో తెలిసిన వారి, ఇళ్లలో వెతికిన కల్పించక పోయినందున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో మంగళవారం బోనాల పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. బోనం కుండాలను సుందరంగా అలంకరించుకొని దేవాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ఈ సంవత్సరం అందరూ ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు మొలకల బుట్టులతో అందర్నీ ఆకర్షించుకున్నారు.

రైతులందరికీ రుణమాఫీ వేసే తీరుతాం

వంగూరు : ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వేసే తీరుతామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండితు రావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 10ఏళ్ల కాలంలో కేవలం లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారని, కాంగ్రెస్ పార్టీ గెలిచి 8 నెలల కాలంలోనే 65 శాతం 2 లక్షల రుణమాఫీ అయిందన్న సంగతి ప్రజలు గమనించాలన్నారు. చిన్నచిన్న పొరపాట్లు ఆధార్ సరిలేఖ లింకు కాక అకౌంట్ నెంబర్ మొదట్లో జీరో లేకపోవడం వలన కొద్దిగా ఆలస్యం అయినా మాట నిజమేనన్నారు. మొబైల్ నెంబరు లింకు లేక చిన్న చిన్న పొరపాట్లే కారణమన్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి ప్రతి ఒక్క రైతుకు రేషన్ కార్డు సంబంధం లేకుండా రుణమాఫీ చేస్తారన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు ఎవరు కూడా నమ్మి మోసపోవద్దన్నారు. ఇచ్చిన హామీలలో పెద్ద సగం అమలయ్యాయన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగా రెడ్డి, యాదగిరిరావు, మధుకర్ రెడ్డి, తిరుమలేష్, పాండు, రఫీ, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, శివ శంకర్, విష్ణు, కృష్ణ ఉన్నారు.



సభ్యత్వ నమోదు తప్పనిసరి అవసరం



నవతెలంగాణ-వంగూరు

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అనుపటి మల్లిఖార్జున్ మాట్లాడుతూ 9 సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ప్రమోషన్లను చేపట్టడం వలన ఉపాధ్యాయులకు కొంత మేలు జరిగిందని, గత ప్రభుత్వం 10 వేల పీఎస్ హెచ్ఎం పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. వాటిని డీఈడీ, బీఈడీ అర్హత గల ఎస్‌జీటీలకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. సీపీఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ గడువు ముగిసినందు వల్ల వెంటనే పీఆర్సీని అమలు చేయాలన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించే వరకు ఖాళీగా ఉన్న స్థానాలలో విద్యా వాలంటీర్లను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, రమేష్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- **కలెక్టర్ బాదావత్ సంతోష్**

నవతెలంగాణ-కందనూలు

రానున్న అయిదు రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రంలో భారీ వర్షాలు, ఎల్ఆర్ఎస్, ధరణిలో మార్పులు నూతన డ్రాఫ్ట్ ధరణి చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణపై జిల్లా కలెక్టర్లతో, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం, ఆయా శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలని సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వర్షపు జలాలు రహదారులపై నుండి ప్రవహించే సమయాలలో లెవెల్ వంతెనలు, కాజ్ వేలు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల మీదుగా రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లించాలన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని క్షేత్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డీపీఓలను ఆదేశించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్ఓఆర్



ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్‌షాప్ నిర్వహించి, వారి నుండి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కొత్త రెవెన్యూ యాక్ట్ జిల్లాలోని మేధావులు రెవెన్యూ పరమైన ప్రముఖులతో ఈనెల 23న సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు.



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్



జిల్లావ్యాప్తంగా రేపటి నుంచి వచ్చే అక్టోబరు 18వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. మంగళవారం సమీకృత కార్యాలయాల సముదాయాల సమావేశ మందిరంలో కలెక్టర్, బూతుస్థాయి అధికారుల సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులకు ఓటర్ల జాబితా సవరణపై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 793 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ప్రస్తుతం ఓటర్ జాబితాలో పార్లమెంట్ ఎన్నికల ప్రకారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు నియోజకవర్గాల పరిధిలో 7,23,286మంది ఓటర్లు ఉన్నారన్నారు. 2025 జనవరి 1 నాటికి 18ఏళ్లు పూర్తి చేసుకున్న యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బూతుస్థాయి అధికారులపై ఉందన్నారు. ఓటర్ జాబితా సవరణకు ఇంటింటి సర్వేను చేపట్టాల్సిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సూచనలు చేశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ, ఓటరు జాబితా ప్రకారంగా పరిశీలన చేయాలన్నారు. వచ్చే అక్టోబరు 29న ముసాయి దా ఓటరు జాబితా ప్రకటిస్తామని, వీటిపై సవరణలు, అభ్యంతరాలను నవంబరు 28 వరకు స్వీకరించాలన్నారు. వాటిని డిసెంబరు 24 లోపు పరిష్కరించాలన్నారు. వచ్చే 2025 జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్‌రావు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా శిక్షణ తరగతులను అందజేశారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖ రరావు, మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ రావు, ఎన్నికల విభాగపు సూపరిండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ డిటి రాఘవేందర్ ఉన్నారు.

జన్‌మన్ పథకంతో గిరిజనుల అభివృద్ధికి కృషి : కలెక్టర్

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (జన్‌మన్) పథకంతో గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన్‌మన్ పథకం అమలు, రెండో విడత ప్రారంభంపై జిల్లాల కలెక్టర్లు అధికారులతో కేంద్ర గిరిజన వ్యవహారాల డైరెక్టర్ వైభవ్ గోయల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 88 గిరిజన ఆవాస ప్రాంతాల్లో వెయ్యి ఇండ్ల నిర్మాణానికి, 22 గిరిజన గూడాలకు రోడ్డు నిర్మాణం, 27 హేబిటేషన్లకు తాగునీటి సదుపాయం, 32 చెంచు గుడాలకు హెల్త్ సబ్ సెంటర్లు, 16 మొబైల్ యూనిట్లు, 16 ప్రాథమిక పాఠశాలలు, 9 అంగన్వాడీ కేంద్రాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు ఆమోదానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపామన్నారు. జిల్లాలోని 8 మండలాల్లోని 88 హ్యాబిటేషన్లలో 8,772 గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఆధార్ కార్డ్‌లు లేని 1225 మందికి అందులో 859 కొత్త ఎన్‌రోల్‌మెంట్ జరిగిందని, అయితే 415 ఆధార్ కార్డ్‌లు రూపొందించబడ్డాయని, 385 తిరస్కరించబడ్డాయని, 58 ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, లక్షల విలువ గల ఉచిత వైద్య సదుపాయం కొరకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజన ఆదివాసీలకు అందించడంతో పాటు అవసరమైన ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. జిల్లాలోని 88 ఆవాసాలలో సురక్షితమైన గృహనిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య, ఆరోగ్యం-పోషకాహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, డీఈఓ గోవిందరాజులు, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ జి, జిల్లా ఇమినైజేషన్ అధికారి రవినాయక్ పాల్గొన్నారు.

ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై అవగాహన సదస్సు

- **ఎఫ్ఆర్ఓ చంద్రశేఖర్**

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ రేంజ్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, సిబ్బంది ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కిడి గుండం, గెమ్య నాయక్ తండా గ్రామాల్లో ప్రజలకు అటవీ చట్టం, ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో కొత్తగా చెట్లు కొట్టి పోడు భూములు సాగు చేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తప్పవని, కొత్తగా అడవి ప్రాంతంలో చెట్లు కొట్టకుండా, భూములు సాగు కాకుండా సిబ్బందితో పకడ్బందీగా గస్తీ ఏర్పాటు చేశామని, చెట్లను నరకకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అటవీ సిబ్బందికి ఆదేశించారు. ఆర్ఎఫ్



ఓఆర్ పట్టాలు ఉన్నవారికి మాత్రమే సాగు చేయటానికి అనుమతి ఉన్నదని, ఆర్ఎఫ్ఓఆర్ వచ్చినవారు వచ్చిన భూమిలో మాత్రమే వ్యవసాయం చేసుకోవాలి. కొత్తగా మళ్ళీ సాగు చేయడానికి పాల్పడిన ఇంతకు ముందు వచ్చిన ఆర్ఎఫ్ఓఆర్ పట్టాను రద్దు చేస్తామని రేంజర్ హెచ్చరించారు. కొత్తగా పోడు భూములు సాగు చేసుకుంటున్న వారిపై, ఇలాగే కొల్లాపూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎవరైనా కొత్తగా చెట్లను నరికి భూమి సాగుచేయాలని చూసిన, అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్లతో భూములలో దున్నిన వారిపై కఠిన చర్యలు తప్పవని, అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వన్య ప్రాణులకు, జంతువులకు, పక్షులకు, ఎలాంటి హాని కలిగించిన, జంతువుల కొరకు కరెంట్ షార్ట్ పెట్టిన వారిపై వన్య ప్రాణి చట్టం 1972 ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. అటవీ చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు అటవీ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ముక్కిడి గుండం, గేమ్యా నాయక్ తండా గ్రామ ప్రజలు, నాయకులు, అటవీ సిబ్బంది కషాన్న, మూజీబ్ ఘోరీ, శివ కుమార్, మంజుల, నీలేశ్, బయన్న, బీట్ అధికారులు, నవీన్, కిరణ్, మహేష్, రమంజన్, మాధవి, లిఖిత, నాగార్జున గౌడ్, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిందితులను కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-అచ్చంపేట

కలకత్తాలో వైద్య విద్యార్థి, జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ. సయ్యద్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు డిమాండ్ చేశారు. నిందితులను ఉరితీయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలు, బాలికల పట్ల అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు తీసుకొస్తే ఇలాంటివి జరగవన్నారు. దేశవ్యాప్త మహిళలు, బాలికల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలపై నమోదవుతున్న కేసుల పరిస్థితులను చూస్తే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. మహిళలపై జరుగుతున్న దారుణాలపై ఎక్కువ కేసులు నమోదు అవుతున్నప్పటికీ తక్కువ కేసులు శిక్ష పడుతున్నాయన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.సుల్తాన్, అచ్చంపేట టౌన్ కమిటీ అధ్యక్షులు సాయి యాదవ్, ప్రవీణ్, అంజి, రాజు, వివిధ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- **రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

నవతెలంగాణ-కల్వకుర్తి

రాష్ట్రంలో సమగ్ర కుల గణన నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ, ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సింహాద్రి,



ప్రొఫెసర్ నాగుల వేణు తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6నెలల లోపే సమగ్ర కుటుంబ సర్వే చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం బీసీల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వచ్చే నెల మొదటి వారంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. బీసీ సమాజం చైతన్యవంతంగా ముందుకు సాగితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కుల గణన కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పోరాటంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్యయాదవ్, మాజీ జెడ్పిటిసి పగడాల రవి, నాయకులు గోపాల్, జంగ య్యగౌడ్, లాలూయాదవ్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **కొత్త రవీందర్ రావు**



ఉప్పునుంతల : మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని రైతులకు రుణమాఫీ కానీ సమస్యల పట్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్ట మొదట రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తానని రాష్ట్ర ప్రజలని నమ్మించి మోసం చేస్తూ అధికా రంలోకి వచ్చి 9 నెలలు గడిచిన గాని ఇప్పటికి రెండు లక్షల రుణమాఫీ రాష్ట్రంలో సగానికి సగం రైతులకు రుణమాఫీ చేయలేదని రేషన్ కార్డు, ఆధార్ కార్డు పేరుతో వ్యవసాయం చేసుకునే రైతులను ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేస్తూ చాలామంది రైతులలో ఆందోళన కలిగించే విధంగా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతుబంధుకు రామ్ రామ్, దళిత బంధుకు జై భీమ్ పెంచిన పింఛన్ల జాడే లేదన్నారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలు, తులం బంగారం ఊసే లేదు, షాదీ ముబారక్, ప్రతి మహిళకు రూ.2500 మర్చిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి పూర్తిగా ప్రజలను నమ్మించి మోసం చేస్తూ అధికారంలోకి వచ్చి ఇప్పుడు రైతులని అటు రాష్ట్ర ప్రజలని ముప్పుతిప్పలు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై 9 నెలకే విరక్తి చెంది రాష్ట్ర ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ పాలనే కోరుకుంటున్నరాన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాల సేతలికరణ కేంద్రం చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మేడమోని శ్రీను, కొట్టే తిరుపతయ్య యాదవ్, సంతోష్ రెడ్డి, చిన్న జంగయ్య, సుధాకర్, బాలస్వామి, నవీన్, వెంకటయ్య, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎల్ఈడీ లైట్లపై శిక్షణ



నవతెలంగాణ-కందనూలు

ఎల్ఈడీ ట్యూబు లైట్ల తయారిపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం జిల్లా కేంద్రంలో వున్న నేషనల్ హై స్కూల్‌లో నిర్వహించారు. పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, జీఓఐ, న్యూఢిల్లీ వారు పాఠశాల విద్యార్థుల కోసం సస్టైనబుల్ లైఫ్ స్టైల్ గూర్చి తెలపాలని ఉద్దేశ్యంతో పర్యావరణ క్షీణతను (సహజ వనరుల వినియోగం, CO_2 ఉద్గారాలు, వ్యర్థాలు, కాలుష్యం) తగ్గించే జీవన మార్గాలు, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి, అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలకు తోడ్పాటునిచ్చే మార్గాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపింది. దీనికనుగుణంగా తెలంగాణ రాష్ట్ర గ్రీన్ కోర్ వారి ఆదేశానుసారం, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నేషనల్ హై స్కూల్‌లో మంగళవారం ప్రతి NGC ఎకో క్లబ్ పాఠశాల నుండి 50 పాఠశాలల నుండి పాఠశాల నుండి 2 మంది విద్యార్థులతో మొత్తం 100 మంది విద్యార్థులకు (8వ, 9వ తరగతి విద్యార్థులు) ఒక రోజు ఎల్ఈడీ ట్యూబ్ లైట్ తయారీ వర్క్‌షాప్ నిర్వహించామని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు తెలిపారు. ఇక్కడ విద్యార్థులు తాము స్వంత ఎల్ఈడీ ట్యూబ్ లైట్‌లను (సుమారు 2 అడుగులు) సిద్ధం చేసి ఇంటికి తీసుకెళ్ళేలా నేర్పిస్తామన్నారు. కంపోస్ట్ పిట్ విధానాలపై ఒక సెషన్ కూడా నిర్వహించబడుతుందని తెలిపారు. 50 పాఠశాలల నుండి మొత్తం 100 మంది విద్యార్థులకు (ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులకు), గైడ్ టీచర్‌తో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వచ్చిన విద్యార్థులకు ఎల్ఈడీ బల్బ్ తయారీకి సంబంధించిన అవగాహన కల్పించి, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, స్టేట్ NGC CO ORDINATOR రాజశేఖర్, నేషనల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన

- **ఇండ్లల్లోకి వర్షపు నీరు**
- **పాడైన బియ్యం, నిత్యవసర సరకులు**

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో వర్షం దంచి కొట్టింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం నుంచే భారీ వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి రోడ్లన్నీ, పలు ఇళ్లల్లోకి నీరు చేరి జలమయమయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున కుండపోతగా మారింది. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో మండలవాసులు తడిసి ముద్దయ్యారు. ఇండ్లల్లోకి నీరు చేరడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఎస్సీ



కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ కూలి మురికి కాలువలో పడడంతో లోతట్టు ఉన్న ఇండ్లలోకి నీరు చేరి బియ్యం, నిత్యవసర సరుకులన్నీ తడిసిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామ సమీపంలో ఉన్న కుమ్మరి కుంట చెరువు తెగిపోవడంతో పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరింది. గుమ్మకొండ గ్రామ సమీపంలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి కాల్వ దగ్గర ఎగువ ప్రాంతంలో వర్షం భారీగా పడడంతో



వాటర్ ఫాల్స్ మాదిరిగా ఉండడంతో చూడడానికి ప్రజలు తరలి వెళ్లారు. ప్రజలు అత్యవసరం అయితే బయటకు రావాలంటూ మండల అధికారులు హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com

భారీ వర్షాల నేపథ్యంలో..
అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ యాక్ట్ పై జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్ర వ్యాప్తగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్క రించాలని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు మరింత వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 లేదా 24 తేదీలలో జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని నివేదికలు అందజేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి సరియైన వాటిని పరిష్క రించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్, ఆర్డీఓ మధు మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులకు నిర్వహించే కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలోని 5వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటిలో గల దృష్టిలోపాలను నేత్ర పరీక్షల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు జరిపే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదు నుంచి పదవ తరగతి చదివి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మా స్టర్ వేణుగోపాల్, డాక్టర్ సాయిరాం, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ మోనేష్, గోవిందరాజు, ఏఎన్ఎం రామేశ్వరి, అత్తాల్మిక్ నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో స్థానిక కురువ వీధిలో నివాసం ఉంటున్న కుర్వ పెద్ద ఎంకమ్మొల్ల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో మరికల్ పట్టణానికి చెందిన మల్లికార్జున కురువ సంఘం, మల్లికార్జున బాల వినాయక ఉత్సవ కమిటీ తరపున రూ. 66,000 లు బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జీ. మల్లయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి కురువ కులస్తులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె. మల్లయ్య, కు సూరురవి, సురపురం ఆనంద్, కిష్టాపురం మల్లేష్, బోండాల మల్లేష్, పెద్ద ఎంక మ్మల బొంతరాములు,పెద్దఎంకమ్మ వాళ్ళమల్లేష్ ,కురువ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ - క్రిష్టా

పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణ మండలంలోని ఐనాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. క్రిష్టా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన జగదీష్ కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కరేకల్ గ్రామం నుంచి ఐనాపూర్ గ్రామానికి చెందిన రామలింగమ్మతో నాలుగు సంవ త్సరాల కిందట పెళ్లి జరిగింది. అయితే రోజు మందు తాగి ఇంట్లో గొడవపడేవాడని అయి తే సోమవారం మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవపడి ఇంట్లో ఉన్న పురుగు మందును చూస్తూ చూస్తూనే తాగి అస్వస్థకు గురయ్యాడు. వెంటనే ఆయన్ని భార్య, కుటుంబసభ్యులు రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. రాత్రి 9 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు తెలిపారు. ఈ ఘటనపై జగదీష్ భార్య రామలింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు.ఈ ఘటనపై ఆ గ్రామానికి చెందిన గ్రామస్తులు మరొక్కలాగా మాట్లాడుకుంటున్నారు జగదీష్ కర్ణాటక రాష్ట్రం నుంచి ఇల్లరికం వచ్చినందుకు ఆయన్ని భార్యతో సహా అత్త, మామలు మానసిక ఇబ్బందులు పెట్టేవారని, ఆయన మనస్తాపం చెంది ఈ దుర్ఘటనకి పాల్పడి ఉంటాడని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్పీని కలిసిన మగనూర్ ఎస్ఐ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మాగనూరు నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు తీసుకున్న ఎస్సై అశోక్ బాబు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ నూతన ఎస్ఐ అశోక్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. మాగనూరు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. మాగనూరు ఎస్ఐగా ఉన్న అబ్దుల్ ఖాదర్ లాంగ్ లీవ్‌లో వెళ్లడం తో జడ్చర్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ మాగనూరు నూతన ఎస్ హెచ్ ఓ గా రావడం జరిగిందని అన్నారు.

సోదరభావానికి ప్రతీక రక్షాబంధన్

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

సోదరభావానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ కు బ్రహ్మకుమారీ సిస్టర్స్ రాఖీలు కట్టి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఎస్పీ బ్రహ్మకుమారి సిస్టర్లకు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జీవి తాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారి సిస్టర్లు రాఖీలు కట్టి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్

నవతెలంగాణ - నారాయణపేట

ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో డివిజనల్ వ్యవ సాయ అధికారి హైమవతి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల రుణ మాఫీ పథకం జిల్లాలో అర్హులైన చాలామందికి రుణమాఫీ కాలేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కుటుంబాలు వేరువేరుగా ఏర్పడిన రేషన్ కార్డు లేకపోవడంతో రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ని ప్రామాణికం తీసుకోవడం వలన చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అట్లాంటి రైతులను గుర్తించి రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. గత ఐదు సంవత్సరాల కాలంలో తీసుకున్న పంట రుణాలు మాత్రమే ప్రభుత్వం మాఫీ చేస్తుండడంతో అంతకుముందు తీసుకున రుణాలు బాకీలు పడ్డటువంటి రైతులు చాలామంది ఉన్నారు. ప్రభుత్వం అట్లాంటి రైతు లకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్నా రైతులు..

మిగతా అప్పు బ్యాంక్‌కు చెల్లిస్తేనే రెండు లక్షల రుణ మాఫీ చేస్తా మన్న ప్రభుత్వ నిబంధనను సడలించి ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలను రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ హామీని ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చాక అనేక నిబం ధనలు పెట్టడంతో అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని, లేనిచో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జీ. వెంకట్రామరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం నాయకులు మహేష్, శివప్ప, బొమ్మన్ పాడ్ బాల్ రామ్, శివ కుమార్ లాలప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నారాయణపేట ఎమ్మెల్యే జన్మదినం

నవతెలంగాణ - నారాయణపేట

నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి ఎంతో భాధ్యతను పెంచిందని భాధ్యతగా భావించి నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే మంచి పనులు చేస్తూ వారికి మరింతగా సేవ చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదినాన్ని మంగళవారం జిల్లా కేంద్రం లోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా తనపై చూపిస్తున్న వెల కట్టలేని ఇంతటి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మె ల్యే హోదాలో మొదటిసారిగా జరుపుకునే ఈ జన్మ దినం తనకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఆగస్టు నెలలో తనతో పాటు తన తండ్రి, తాతయ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకొనేదాన్నని అన్నారు. ఈ సందర్భంగా తన తండ్రి, తాతయ్యలను తలుచుకొని ఎమ్మెల్యే కన్నీటి పర్యంతమయ్యారు. నాపై మీరు చూపుతున్న ప్రేమభిమానాలు ఆశీస్సులు, దీవెనలు ఇలాగే ఎల్లవేళలా ఉండాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎదుర్కొం టున్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరిం చుకు ంటూ వెళ్తానన్నారు. మాజీ డిసీసీ అధ్యక్షులు కుం భం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గెలిచిన తర్వాత వారి తండ్రి, తాతయ్య ల ఆశ యాన్ని నెరవేర్చుతూ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సాధించి ప్రజలగుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించారన్నారు. వచ్చే కొన్ని రోజుల్లో ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి,ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయబోతున్నామన్నారు .అనంతరం అభిమానులు,పార్టీ నాయకులు, కార్యక ర్తల మధ్యనా కేక్ కట్ చేశారు. అంతకుముందు సాయి హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే జన్మది నం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహి ంచా రు. చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్లో నిర్వహించిన వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మక్తల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై సంగం బండ నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి లు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డిని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

గజమాలతో సత్కారం...

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యన జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డికి 'పేట'మున్సిపల్ చైర్మన్ గందే.అనసూయ చంద్ర కాంత్ లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి జన్మదినం సందర్భంగా నారాయణపేట లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టాడ్ ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవర ణలో ఏర్పాటు చేసిన, ఆక్యూపెంసర్ వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న చిల్డ్రన్స్ హాస్పిటల్ దగ్గర విల్స్ ఆన్ మిల్స్ కార్యక్రమం ద్వారా రోగులకు అన్నదానం చేశారు. అక్కడే శ్రీ సాయి హాస్పిటల్ లో డా.గందే కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ పరీక్షల క్యాంపును ప్రారంభించారు. వాటితో పాటు వైదిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బండి. వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు ఎండీ. సలీం, సదా శివారెడ్డి, కోట్ల.రవీందర్ రెడ్డి,ఎండీ. గౌస్, బోయ శరణప్ప, మనోహర్ గౌడ్, సరాఫ్ నాగరాజు మరియు వివిధ మండలాల అధ్యక్షులు నరహరి, బాల్ రెడ్డి, వీరన్నరవీందర్, కౌన్సిలర్లు మహేష్, రాజేశ్వరి, జొన్నల అనిత సుభాష్, వరలక్ష్మి కార్తీక్, అమీరుద్దీన్ సరిత సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, లతో పాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల సింగిల్ విండో చైర్మన్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..

నవ తెలంగాణ - మరికల్

నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి 31వ జన్మదిన వేడుకలను జిల్లా నాయకుడు సూర్య మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి,బీ. వీరన్న, మహిళా నాయకులు మాట్లా డుతూ నారాయణపేట జిల్లా, మండల ప్రజల ఆశీస్సులు ఆశీర్వాదం ఎమ్మె ల్యేకు ఎప్పుడు ఉంటుందని, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, మరికల్ మండల, పట్టణ అధ్యక్షులు హరీష్. యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షులు సత్తయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య రామకృష్ణారెడ్డి, పెంట మీద రఘు, కేడీఆర్, జై మల్లయ్య, ఎల్ రాములు, ఆనంద్ కుమార్, ట్రైసన్ రఘు, బొంత మొగులయ్య, మంగలి రఘు, రాకొండ నరహరి, జి గోవర్ధన్, ఇబ్రహీంపట్నం జనార్ధన్, శ్రీనివాస్, ఎలిగండ్ల రామలింగప్ప, మరికల్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



మరికల్‌లో..

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణం, కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డైల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ కు 7382826293 కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు, సూచనలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

నేడు డీఈఓకు సమ్మెనోటీస్ , ధర్నా



నవతెలంగాణ - మక్తల్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) కి సమ్మె నోటీసు అందించడంతో పాటు చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్ కోరారు. మంగళవారం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్య క్రమ ంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెంచిన మధ్యాహ్న భోజన పథక కార్మికుల వేతన జీవో అమలు చేయలేదని, ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో మెస్ , మెనూ చార్జీలను కూడా పెంచాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.10000ల గౌరవ వేతనం చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ పెన్షన్లతో పాటు కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమ వుతామని హెచ్చరించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యా లయం వద్ద జరిగే సమ్మె నోటీసు ధర్నా కార్యక్రమానికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సంతోష్, శివయ్య ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సరోజనమ్మ, ఏఐటీయూసీ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏఈఓకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఎడవేల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓగా పనిచేస్తున్న కల్పన మహబూబ్‌నగర్ కు బదిలీపై వెళ్లడంతో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆమెకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఏ ఈ ఓ కల్పన రైతులకు పంటలపై అవగాహన కల్పించిన విషయాలను గ్రామస్తులు, రైతులు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఆమె ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్‌రెడ్డి, శంకరన్న, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్ , రమేష్ , సుదర్శన్ రాజులతో పాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి



నవ తెలంగాణ - ఊట్కూర్

రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణా నగర్ చౌరస్తాలో చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్ , తాడిపత్రి బషీర్ సహాబ్, ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్ , మోహన్ రెడ్డి , గోపాల్ రెడ్డి , అశోక్, ఇబ్రహీం,జమీర్ , యాదయ్య , కుమ్మరి శ్రీనివాస్ , అజీమ్ , ఖాజా మైనుద్దీన్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షీ టీమ్

మక్తల్ : మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టీ సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, సమీనాచెన్నయ్య తెలిపారు. మంగళవారం మక్తల్ మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశా లపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు, బాలి కలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షీ టీమ్ పోలీసులకు సెల్ . 87126703 98 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిం చనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డీపీలను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల అనేక రకాలుగా చేస్తున్న మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ నుంచి హెల్మెట్ తప్పక ధరించాలి : సీఐ

నవతెలంగాణ - మరికల్

వాహనదారులు సెప్టెంబర్ నుంచి హెల్మెట్ ధరించి బైక్‌లు నడపాలని మరికల్ సీఐ రాజేం దర్ రెడ్డి,ఎస్సై మురళి అన్నారు. మరికల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ మారిన కొత్త చట్టాల నిబంధనాల ప్రకారం బైక్లు నడిపించే వారందరికీ హెల్మెట్ ఉండాలని లేనిచో వారి బైక్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా మద్యం తాగి,ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుకు ంటూ,మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. బైక్‌లకు నంబర్ ప్లేట్ ముందు వెనకాల ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఒక వేళ వచ్చిన కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.

కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం పరిమితం మించి వాడితే చర్యలు తప్పవని అన్నారు. కొత్త చట్టాల నిబంధనలు సెప్టెంబర్ ఒకటి నుంచే అమలు చేయడం జరుగు తుంద న్నారు. వాహనదారులు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియ

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగులు పడి ముగ్గురు చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, గట్టు మండలం ఆరగిద్ద గ్రామా నికి చెందిన తలారి నల్లారెడ్డి లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి రూ. 6.00 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరు కొరకు ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. అలాగే మల్దకల్ మండలంలో కర్నూలు జిల్లా నందవరం కనకవీడు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కూడా పిడుగుపాటుకు మరణించినందున ఎక్స్ గ్రేషియా మంజూరుకు ప్రతిపాదనలను కర్నూలు జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : డీఎంహెచ్ఓ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హెల్త్ ప్రోగ్రాంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్దయ్య హెచ్చరించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వడ్డేపల్లి, రాజోలి, ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఆరోగ్య కార్యక్రమాలలో తక్కువ పర్ఫామెన్స్ ఉండడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ ప్రోగ్రాంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అన్ని ప్రోగ్రాంలలో రెండు, మూడు రోజులలో ఇంప్రూవ్ కావాలని సంబంధిత సూపర్‌వైజర్లు వారి వారి సబ్ సెంటర్‌లలో పర్య వేక్షణ చేసి పూర్తయ్యేలా చూడాలని సూచించారు. వివిధ ప్రోగ్రాం ఆఫీసర్లు జీ. రాజు, రిజ్వానా తస్నీమ్, ప్రసూన రాణి, ప్రోగ్రాంలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారులు, పీహెచ్సీ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగి మృతికి నిరసన



నవతెలంగాణ - అలంపూర్

కాంట్రాక్టు ఉద్యోగులు అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వహీం అనే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని, అందుకుగాను తాము నిరసన చేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగి వహీంకు 3 నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ భారమై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వమే ప్రతినెల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా .సయ్యద్ పాషా, డా.శంకర్ సంఘీ బావం తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ కుమార్, ఆసుపత్రి అధ్యక్షుడు మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రఫీ, యూనియన్ నాయకులు నరేష్, అంజి,అహ్మద్, హరికృష్ణ , రఘు, సంతోష్ , అయ్యన్న , రమేష్ , సరోజ , రవి, ఎల్లమ్మ , ఎస్ ఎం బాషా తధితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మహమ్మద్ యాసీన్



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ యాసిన్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ధ్రువపత్రమును సోమవారం హైదరాబాద్ లోని బిసి భవన్ లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అందజేశారు.బీసీ సంక్షేమ సంఘం నందు కీలక బాధ్యతలు అప్పజెప్పిన ఒదుకు గాను యాసిన్ ఆర్ కృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జా కృష్ణ , బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, దొడ్డిపల్లి రఘుపతి, హైకోర్టు అడ్వకేట్ హఫీస్ ఖాన్,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ) ప్రెసిడెంట్ రాకేష్ దత్త , మెహబూబ్ పాషా , ధర్వేశ్ అలీ తదితరులు పాల్గొన్నట్లు మహమ్మద్ యాసిన్ తెలిపారు.

తిమ్మప్పకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ అవార్డు



నవతెలంగాణ- మల్దకల్

డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ అవార్డు వాగుబాయి తిమ్మప్పకు ఉస్మానియా విశ్వవిద్యా లయంలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్‌లా వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డి) డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. అతని పరిశోధనాంశం "భారతదేశంలో స్వాతం త్ర్యానంతర భూసంస్కరణలు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక సూచనలతో కూడిన అధ్యయనం." ఈ పరిశోధన ప్రొఫెసర్ వై.విష్ణుప్రియ పర్యవేక్షణలో జరిగింది.

వ్యక్తిగత సమాచారం..

పేరు వాగుబాయి తిమ్మప్ప తండ్రి: శ్రీ వాగుబాయి కృష్ణ మూర్తి (లేట్) - తల్లి: వాగుబాయి పుష్పావతమ్మ గ్రామం : మద్దెలబండ , మండలం : మల్దకల్ మొబైల్: 9866685950.

విద్యా నేపథ్యం..

ప్రాథమిక విద్య ప్రాథమిక పాఠశాల, మద్దెలబండ తండా - సెకండరీ ఎడ్యుకేషన్ తరగతి జెడ్పీహెచ్ఎస్ మల్దకల్ , ఇంటర్ జ్ఞానప్రభ జూనియర్ కళాశాల, గద్వాల్. ఎల్ఎల్బీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా, ఉస్మాయా యూనివర్సిటీ ,ఎల్ఎల్ఎం పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజ్ ఆఫ్ లా, ఉస్మానియా యూనివర్సిటీ, పీహెచ్డీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా, ఉస్మానియా యూనివర్సిటీ.

విద్యార్థి చైతన్యం ..

వాగుబాయి తిమ్మప్ప తన పాఠశాల విద్య నుంచి విశ్వవిద్యాలయ విద్య వరకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవాడు. తెలంగాణ ఉద్యమం (2009-2013)లో కూడా ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. అక్కడ తెలంగాణ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌జేఏసీ) ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వరంగల్ కాకతీయ యూనివర్సిటీ వరకు 21 రోజుల పాటు 400 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి అందులో పాల్గొనడంలో కీలక పాత్ర పోషించారు. సవాళ్లు ఉన్నప్పటికీ, అతను తన విద్యకు కట్టుబడి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్న సమయంలో విలువైన జీవిత పాఠాలను నేర్చుకున్నాడు. వాగుబాయి విద్యాపరంగా సాధించిన విజయాలపై మేము అభినందిస్తున్నాం. అతని వృత్తిపరమైన వృత్తి , విద్యార్థి, సామాజిక ఉద్యమాలకు ఆయన కృషి రెండింటికీ అంకితభావంతో మెచ్చుకుంటున్నాం.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల్ జిల్లాలోని బి.సి నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు బీ.సీ స్టడీ సర్కిల్ కే .రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి శిక్షణకు బీసీ నిరుద్యోగ యువతీ, యువకులు ఆన్‌లైన్ www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్‌లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో మూడు నెలల ఉచిత శిక్షణతో పాటు నెలకు రూ.4000లు స్టైఫెండ్ , స్టడీ మెటీరియల్, భోజన వసతి, టీషర్టు, బ్యాగ్, టూల్ కిట్, సర్టిఫికెట్, జాబ్ ప్లేస్మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్.ఎస్.సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, 18 నుంచి 25 సంవత్సరాల్లోపు వారు అర్హులని పేర్కొన్నారు. కుల ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలన్నారు. కోర్సుల వివరాలు.. రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, ఎయిర్ కండిషనర్ రిపేర్, ఇన్స్టాలేషన్ గ్యాస్ చార్జింగ్, ఎల్ టి వి, ఓ ఎల్ ఈ డీ మానిటర్, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ హెచ్ ఏ రిపేర్, ఇన్స్టాలేషన్. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగితా వివరాలకు ఫోన్ నెంబర్ 08546-293022 సంప్రదించాలని కోరారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ యాక్ట్ పై జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్ర వ్యాప్తగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు మరింత వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో 23 లేదా 24 తేదీలలో జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో

ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని నివే దికలు అందజేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నా యని, వాటిని పరిశీలించి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందా లను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు శ్రీనివాస రావు,

నర్సింగ్ రావు, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మే రకు.. దరఖాస్తులను సక్రమంగా పరిశీలించాల్సి ఉంటుందని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం అత్యవసరమన్నారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి, ఓవర్సీ పర్మిషన్ వంటి అంశాలను పూర్తి స్థాయిలో పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పంచాయతీ సెక్రటరీ రోడ్డు వివరాలను సమీక్షించి, డాక్యుమెంట్లు సరిచేసి, లాటిట్యూడ్-లంగిట్యూడ్ నాలుగు సైడ్స్‌లో అప్లోడ్ చేస్తారని వివరించారు. అదేవిధంగా ఏఈలు నీటి వనరులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తారని తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభుత్వ భూమి లేదా ప్రైవేట్ ల్యాండ్ అని సర్వే చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కలెక్టర్ సూచిస్తూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పాదదర్శకంగా పూర్తి చేసి, ఎల్ 1 నుంచి ఎల్ 2 కు పంపాల్సిన విధానాన్ని పాటించాలని, ఈ ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి తప్పులు రాకుండా, పూర్తిస్థాయి అవగాహనతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలో టీఎస్ బీ పాస్ లో దరఖాస్తు చేసుకున్న టెంటెటీవ్ లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను స్థల పరిశీలన చేసి అప్రూచ్ రోడ్ , నీటి సరఫరా వ్యవస్థ, డ్రైనేజ్ వ్యవస్థ విద్యుత్ సరఫరా, రెవెన్యూ ఎన్.ఓ.సీ వంటి విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ, ఎస్టీ స్కూల్ స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు అయిజ నుంచి కర్నూల్ వెళ్లే బ్రిడ్జిని సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాగు లోతు, వేరే ప్రత్యామ్నాయ మార్గాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి మరమ్మతులు, దాని మందంపై అధికారులను ప్రశ్నించారు. వర్షాకాలంలో వాగు ప్రవాహం ప్రమాదస్థాయికి చేరుకున్నప్పుడు వాహనాల రాకపోకలు నిలిపివేసేలా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్రిడ్జికి కావలసిన ఎస్టిమేషన్, రోడ్డుకు సంబంధించిన వివరా లను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, ఎక్కడైనా చెరువులు, కుంటలు తెగిపోతే లేదా రోడ్లు దెబ్బతింటే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మ రెడ్డి, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, డీపీఓ శ్యాంసుందర్ , తహసీల్దార్ జ్యోతి ,శ్రీనివాస్ శర్మ, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రగతి. రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో భారీ వర్షం

- పొంగిపొర్లిన వాగులు, వంకలు
- జలదిగ్బంధంలో గ్రామాలు
- నిలిచిన రాకపోకలు





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/అయిజ

అయిజ మండలంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షంలో అయిజ పట్టణంలో 133 మిల్లీ.మీటర్లు , మండలంలోని వెంకటాపురంలో 121మీ.మీ చిన్న తాండ్రపాడు గ్రామంలో 120 గ్రామంలో 96 మీ.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉద యం వరకు వర్షం భారీగా కురియడంతో వాగులు వంకలు పొంగి పొర్లాయి. గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి ప్రధానంగా అయిజ మండలంలోని ఉత్తనూర్ గ్రామ సైన్యంపులో ఉన్న వాగు పొంగిపొర్లడంతో గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. భూంపూర్ , టీటీ దొడ్డి , సిందనూరు ప్రజలు గ్రామాలకే పరిమితమయ్యారు . మంత్రాలయ రహదారి అసంపూర్తిగా ఉండడం కోలోని వాగు పొంగిపొరడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. వాహనాలు వెనుతిరిగాయి. ఐజ సమీపంలో ని వాగు పొంగి పొర్లడంతో కర్నూలు రైచూర్ మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. అయిజలో తట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.ప్రభుత్వ ఆసుపత్రి జలది గ్బం ధంలో ఉండిపోయింది. వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయిజ నుంచి కర్నూల్ మార్గంలో ఉధృతంగా వాగు పొరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న బ్రిడ్జీ.. వాహనదారులు దాటే ప్రయత్నం చేయకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం పలు గ్రామాల్లో వర్షపాతం తగ్గేంతవరకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలా చారి సందర్శించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎస్ఐ

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి విద్యార్థి మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక ఎస్సై కృష్ణంరాజు అన్నారు. మొహమ్మద్ యూసుఫ్ మెమోరియల్ అండ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సమగ్రీ స్థానిక ఎస్సైపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఉపా సర్పంచ్ హిబాదుల్ రహిమాన్ అబ్దుల్ రషీద్ డాక్టర్ అబ్దుల్ రహీం పాషా అబ్దుల్ వసీం మహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

నవబ్రహ్మ ఆలయాలపై కేంద్ర బృందం పరిశోధన

నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన నవబ్రహ్మ ఆలయాలను సోమవారం కేంద్ర బృందం పరిశోధన బృందం పరిశీలించింది. ఈ కార్యక్ర మంలో ఆర్కియాలజికల్ ప్రొఫెసర్ మహాలక్ష్మి బృందం ఆలయాల నిర్మాణాలను, శాసనాలను, సంస్కృతిని పరిశోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిశోధనలో అలంపూర్ ఆలయాలు సంతృప్తినిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, జోగులంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్ లతో పాటు తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - గట్టు

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94మందికి కళ్యాణ లక్ష్మి / షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని ధరూర్ మండలంలోని పేదింటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం లేదంటూ ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని, అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలని, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి , షాదీ మూరక్ చెక్కులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేరాను భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా తనవంతు సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలన్నారు. అంతకుముందు ధరూర్ మండల రైతు వేదిక భవనంలో కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి శాలువా కప్పీ పుష్పగుచ్ఛం అందించి ధరూర్ మండలం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డీ.ఆర్ విజయ్, డీ.వై రామన్న, దర్వలీ ,రఘువర్ధన్ రెడ్డి , ప్రభాకర్ గౌడ్, మహబూబ్, వీరన్న గౌడ్, నాగన్న , విజయ్ రెడ్డి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ రెడ్డి, రంగస్వామి, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, దౌలన్న , గోవర్ధన్ రెడ్డి, బషీర్, హనుమంతు, అంజి సాగర్, నర్సింహులు , నాసిర్, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, సంజీవ్, కృష్ణ, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : సీఐ

నవతెలంగాణ - మక్తల్

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ చంద్రశేఖర్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం మక్తల్ పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం మత పెద్దలందరితో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, మక్తల్ ఎస్ఐ లు మాట్లాడుతూ... రా నున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలద్ ఉన్ నబి పండుగల సందర్భంగా హిందూ, ముస్లిం ప్రజలంతా కులమతాలకు అతీతంగా పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. మక్తల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పండగలను ప్రజలంతా సామరస్యంగా జరుపుకోవాలని తెలిపారు. మత పెద్దల సలహాలు సూచనలు స్వీకరించడం జరిగిందని ఉన్నతాధికారులకు తెలుపడం జరుగుతుందని, పండగల సమయంలో ప్రజలంతా సంయమనం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ , ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

